క్లుప్తంగా

నేడు జిల్లా మహాసభ

కడప వైఎస్సార్ సర్కిల్ : జిల్లాలోని ప్రొద్దుటూరులో ఆదివారం నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి పేర్కొన్నారు. శనివారం నగరంలోని హోచిమెన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌కు విద్యార్థినుల నుంచి స్పందన లభించింది. జేకేసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపస్ ఎంపికలకు 208 మంది హాజరుకాగా వీరిలో 70 మంది డోనో టీపీఓ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరో 30 మంది పర్సొకెల్లీ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీం బాషా తెలిపారు. ఎంపికైనవారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆఫర్ లెటర్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ డా. కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైనేజీ గుంతకు మరమ్మతులు



డ్రైనేజీ గుంతకు మరమ్మతులు చేసిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కటిక వీధిలో రోడ్డుపై డ్రైనేజీ గుంత ప్రమాదకరంగా ఉండేది. గ్రిల్ కుంగిపోయి కల్వర్టు ఇనుప చువ్వలు కనిపిస్తుండటం వల్ల రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని ఈనెల 23వ తేది 'ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజీ గుంత' శీర్షికన సాక్షి వార్త ప్రచురించింది. దీనిపై స్పందించిన అధికారులు ఆ గుంతకు మరమ్మతులు చేసి గ్రిల్ సక్రమంగా అమర్చారు. సమస్య పరిష్కారం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లను అందజేస్తున్న కెనరా బ్యాంకు అధికారులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం జిల్లా పరిషత్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతి గృహానికి కెనరా బ్యాంకు ప్రతినిధులు ఆరు టేబుల్ ఫ్యాన్లు వితరణగా అందించారు. వసతి గృహంలోని వృద్ధుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యత కింద ఫ్యాన్లను అందించినట్లు కెనరా బ్యాంకు ఆర్ఎం మురళి, చీఫ్ మేనేజర్ దీపాంకర్ తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహం మేనేజర్ శ్రీనివాసరెడ్డి, కేర్ టేకర్లు రియాజ్, జయమ్మ పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానానికి ముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న భక్తులు

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప నగరం రవీంద్రనగర్‌లోగల హుజురా మసీదు సమీపానగల హజరత్ సయ్యద్‌షా గౌస్ షర్మాద్ ఖాద్రి 185వ ఉరుసు ఉత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్‌షా ఇలియాస్‌బాషా ఖాద్రి మాట్లాడుతూ రెండు రోజులపాటు ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు.

సీఐగా పదోన్నతి



శ్రీకాంత్‌రెడ్డి

ఓబులవారిపల్లె : ఓబులవారిపల్లె ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి శనివారం సీఐగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎస్ఐగా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ.. వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ మంచిపేరు తెచ్చుకున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గతంలో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో కూడా ఎస్ఐగా పని చేశారు. శనివారం కర్నూలు జిల్లా డీజీపీ కార్యాలయంలో ఆయన సీఐగా పదోన్నతి ఉత్తర్వులు తీసుకోవడం జరిగింది.

జగనన్న ప్రభుత్వానికి మద్దతు తెలపండి

డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. శనివారం స్థానిక 21వ డివిజన్ సున్నపురాళ్లమిట్టలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలుసుకున్నారు. ఇంకా అర్హులెవరికైనా పథకాలు అందలేదా అని ఆరా తీశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతకంతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందజేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రెండేళ్లు కోవిడ్‌తో దేశం యావత్తు అతలాకుతలమైనా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మాత్రం ఆపకుండా అమలు చేశారన్నారు.

■ సుంకోటి ధనలక్ష్మి అనే మహిళ మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, పింఛన్ కానుక, వైఎస్సార్ చేయూత విద్యాదీవెన, జగనన్న తోడు పథకాల ద్వారా రూ.10.17లక్షల మేలు జరిగిందని సంతోషం వ్యక్తం చేసింది.

■ కె. సురేష్ అనే వ్యక్తి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చాక తమ కుటుంబానికి ఇంటి స్థలం, వైఎస్సార్ ఆసరా, పింఛన్ కానుక, సున్నావడ్డీ పథకాల ద్వారా రూ.9.51లక్షల లబ్ధి చేకూరిందని, ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

■ ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, హరూన్ గ్రూప్ ఎండీ అహమ్మద్‌బాషా, 21వ డివిజన్ కార్పొరేటర్ ఎం. సుజాత, డివిజన్ ఇన్‌చార్జి ఎం. సుబ్బరాయుడు, పార్టీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, బీహెచ్ ఇలియాస్, రామ్మోహన్ రెడ్డి, ఎస్. సుబ్బారెడ్డి, ఐస్‌క్రీం రవి, పస్తం అంజి, మునిశేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రత్నకుమారి, క్రిష్ణవేణి, టీపీ వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, కోఆప్షన్ సభ్యురాలు బండి మరియలు, నారాయణమ్మ, సుశీలమ్మ, తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి



ప్రజలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు సంక్షేమ పథకాలతో లబ్ధి పొందాయని వైఎస్సార్ సీపీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఆరవేటి శ్రీనివాసరాజులు తెలిపారు.

శనివారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారిన్ని చెన్నూరు 3వ వార్డులో నిర్వహించారు. ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్ళీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరారు. జగనన్నను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈసారి మీరు ఆశీర్వదించి గెలిపిస్తే 40 ఏళ్లు తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. అలాగే కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపి అందరికి అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రవిరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచులు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, తుంగ చంద్రశేఖర్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, నీలం శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ పిచ్చయ్య, టీఎస్ చంద్రరెడ్డి, శాస్త్రి, ఎంపీటీసీలు ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, దుంప నాగిరెడ్డి, రఘురాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, కిరణ్, మైనార్టీ నాయకులు, అన్వర్‌బాషా, వారిష్, హస్రత్, అబ్దుల్‌రబ్, కరీం, సాధక్ అలీ, జుమన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కడప కోటిరెడ్డిసర్కిల్ : నగరంలోని క్రిస్టియన్‌లేన్‌లోని శ్రీ అక్షయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్త్రీల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ప్రసూతి, గైనిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సాగర కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సంతాన లేమి, ఇతర స్త్రీ సంబంధిత అన్ని వ్యాధులకు చికిత్స అందజేస్తామన్నారు. వివరాలకు 90528 28677 అనే నెంబరులో సంప్రదించాలని కోరారు.

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : టాటా స్ట్రైవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సెంటర్ అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలలపాటు పులివెందులలో శిక్షణ ఉంటుందన్నారు. 18–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై ఐటీఐ, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 63011 62108 నెంబరులో సంప్రదించాలన్నారు.

బీజేపీ సీమకు చేసిందేమీ లేదు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : బీజేపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి చేసిందేమీ లేదని డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఇందిరాభవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదన్నారు.

నేడు నెలనెలా సీమ సాహిత్యం

కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 128వ సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు.

ఈ సదస్సులో 'రాయలసీమ శాసనాలు–సాహితీ విశేషాలు' అనే అంశంపై శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి పురావస్తు శాఖ విశ్రాంత ఆచార్యులు, ప్రస్తుత టీటీడీ శ్రీవెంకటేశ్వర సంగ్రహాలయం ప్రత్యేక విధుల అధికారి డాక్టర్ నాగోలు కృష్ణారెడ్డి ప్రసంగిస్తారన్నారు.

కులగణన పక్కాగా నిర్వహించాలి

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 20వ డివిజన్‌లో కుల గణన పక్కాగా నిర్వహించాలని ఆ డివిజన్ కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి తెలిపారు. శనివారం డివిజన్ కార్యాలయం వద్ద వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గణనలో భాగంగా ప్రతి ఒక్కరి కులం, వారు ప్రభుత్వం ద్వారా పొందిన పథకాలను నమోదు చేయాలని సూచించారు.

నేడు సీతారామయ్య సంస్మరణ సభ

కడప కల్చరల్ : జిల్లా పర్యాటకరంగ పితామహులు సిద్దవటం సీతారామయ్య సంస్మరణ సభను ఆదివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలో నిర్వహించనున్నట్లు ఇంటాక్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్యల ప్రతినిధులు లయన్ కె. చిన్నప రెడ్డి, కొండూరు జనార్దన రాజు, లయన్ పోతుల వెంకట్రామి రెడ్డి తెలిపారు. స్థానిక మునిసిపల్ స్టేడియం వద్దగల ఐఎంఏ హాలులో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఘన సన్మానం

కడప ఎడ్యుకేషన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణకు ఉత్తమ అధికారిగా అవార్డు వచ్చినందుకుగాను శనివారం ఎస్టీయూ నగరశాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్‌బాషా, రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎంఈఓ–2 ఇర్షాద్ అహ్మద్, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప రైల్వే ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ సీఐగా పదోన్నతి పొందిన రారాజును శనివారం కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, రవితేజలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగస్టిన్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రైతే వెన్నముక

కమలాపురం : దేశానికి రైతే వెన్నముక అని వేదాస్ యూపీ స్కూల్ హెచ్ఎం వసుంధర తెలిపారు. శనివారం పట్టణంలో వేదాస్ స్కూల్ విద్యార్థులు గ్రీన్ డే ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు రైతు, భరతమాత, వ్యవసాయ పనిముట్లు, రైతు కూలీ వేషధారణలతో దేశానికి రైతు ఎంత ప్రాముఖ్యమో వివరించే వేషధారణలో విద్యార్థులు అలరించారు. రైతు పడుతున్న కష్టాలు, పండిస్తున్న పంటలు, రైతులు పంటలు పండిస్తేనే మనకు మెతుకులు కడుపులోకి దిగుతాయనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

29న విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ

కడప కార్పొరేషన్ : విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 18వ రాష్ట్ర మహాసభ, నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఈనెల 29వ తేదిన జిల్లా పరిషత్ సభా భవనంలో జరుగుతుందని సంఘం అధ్యక్షులు వీరభద్రయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మహాసభకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య, సంస్థ సీఎండీ, డైరెక్టర్లు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ బీసీ ఉద్యోగ సంఘ నాయకులు మురళి, లక్ష్మిపతి, భరణి, రాంమోహన్,రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు

కడప స్పోర్ట్స్ : ఈనెల 28, 29 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపురంలో నిర్వహించనున్న 45వ రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్–19) హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు జిల్లా జట్టు పయనమైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాలుర జట్టుకు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి. లక్ష్మణ్ శనివారం కడప రైల్వేస్టేషన్ వద్ద క్రీడాదుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జట్టు కోచ్ మహేష్, మేనేజర్ సందీప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తిని వెలికి తీయాలి



జడ్జి శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నందలూరు(రాజంపేట) : విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయాలని రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ అన్నారు. మండలంలోని ఆడపూరు అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్ తరువాత ఏయే కోర్సులు ఉన్నాయి, అందులో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల సిబ్బంది జడ్జి శంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగమణి, అధ్యాపకులు హేమ, సునీత, అనీత, సలోమి, ప్రతిభ, భారతి, వాణి, మహేశ్వరీ, శివపార్వతీ, విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక

చాపాడు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని జార్జ్ క్లబ్‌లోలో జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో అండర్–14 విభాగంలో మండలంలోని అయ్యవారిపల్లె జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రమణ తెలిపారు. బాలికల విభాగంలో 7వ తరగతి చదువుతున్న నమిరూన్ బీ, బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న గోవర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నెల 28న జరుగనున్న రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు వీవీ శివారెడ్డి తెలిపారు.

ఒంటిమిట్టలో పత్తికొండ ఎమ్మెల్యే

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి దేవాలయాన్ని కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అర్చకులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికి, ఆలయ ప్రదక్షిణ గావించారు.

42 మద్యం బాటిళ్లు పట్టివేత

రాజుపాలెం : వెలవలిలో కమ్మసాబ్‌గారి మహబూబ్ బాషా అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతో ఆవ్యక్తి పట్టుకున్నట్లు ఎస్ఐ తులసీ నాగప్రసాద్ తెలిపారు. 42 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి



ఇరు జట్ల క్రీడాకారులతో మాట్లాడుతున్న డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి

కమలాపురం : ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలని డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి తెలిపారు. ఈనెల 24 నుంచి స్థానిక గురుకుల పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కబడ్డీ నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగే జంభాపురం, చెన్నూరు బాలుర, జంభాపురం, సీకేదిన్నెల బాలికల జట్లు తలపడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జంభాపురంకు చెందిన బాలుర, బాలికల జట్లు ఇతర జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు అన్నమయ్య జిల్లా నుంచి వచ్చారని, అలాగే వారు కోచింగ్‌లో శిక్షణ పొంది ఉన్నారని, వారు సచివాలయాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారితో తాము తలపడబోమని ప్రత్యర్థి జట్లు నిరసనకు దిగారు. దీంతో పీడీలకు క్రీడల నిర్వహణ తలనొప్పిగా మారింది. సమాచారం తెలుసుకున్న డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి అక్కడికి చేరుకుని ఇరు జట్లతో మాట్లాడారు. జంభాపురం జట్లలో ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని, అయితే వారు హౌస్ మ్యాపింగ్ చేసుకోవడం వలన ఇదంతా జరిగిందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ పోటీలు నిర్వహిస్తామని డీఎస్‌డీఓ తెలిపారు.

'మేము సైతం సిద్ధం' పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికలకు 'మేము సైతం సిద్ధం' అంటూ వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ఆవిష్కరించారు. స్థానిక మరియాపురంలోని పాత చర్చి కళావేదిక వద్ద ఆయన పార్టీ నాయకులతో కలిసి ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 27వ తేది నుంచి ఎన్నికల శంఖారావం పూరించారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ పులి సునీల్, కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి, త్యాగరాజు, షఫీ, కంచుపాటి బాబు, లక్ష్మినారాయణ, అల్ఫోన్స్ పాల్గొన్నారు.రి

ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్లకు బీమా కల్పించాలి



కేన్సర్‌తో చనిపోయిన ఎలక్ట్రీషియన్ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్లకు బీఓసీ కార్డు ద్వారా బీమా కల్పించాలని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పవర్ అల్తాఫ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక గోకుల్ లాడ్జి వెనుక ఉన్న వారి కార్యాలయంలో ఎలక్ట్రీషియన్ డే ఐదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు, ప్లంబర్లు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి నియోజకవర్గాల్లో స్థలం కేటాయించాలన్నారు. అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న, చనిపోయిన 50 మంది కార్మికులకు ఒక్కొక్కరికీ రూ.10వేల నుంచి లక్ష రూపాయల వరకూ సాయం అందించామన్నారు. చనిపోయిన వారికి ఎలక్ట్రీషియన్లంతా చందాలు వేసుకొని ఆదుకుంటున్నామని, ప్రభుత్వం దీన్ని గుర్తించి బీమా కల్పించాలన్నారు. అనంతరం కేన్సర్ వ్యాధితో ఇటీవల చనిపోయిన ఎలక్ట్రీషియన్ మహమూద్ తల్లి, భార్యకు వారు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నగర అధ్యక్షుడు నరేంద్ర కుమార్(చిట్టి), ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



6వ కౌన్సిల్ వార్డులో ప్రజలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగనన్నదేనని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపల్లెలో, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో విభరాపురంలో, గంగాధర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో 15వ కౌన్సిల్ వార్డులో, ఎన్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మస్తానయ్య, దేవదానం ఆధ్వర్యంలో 6వ కౌన్సిల్ వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని వారు ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తప్పని సరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో 85 శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, ఇంకా అర్హులుగా ఉండి పథకాలు అందని వారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, రామసుబ్బారెడ్డి, మద్దూరు శ్రీనువాసులరెడ్డి, నారపురెడ్డి, సాదిక్, ఆర్‌వీఎన్ఆర్, దస్తగిరి, శంకర్‌రెడ్డి, ఇర్ఫాన్, గౌస్, షావలి, ఖాజా హుసేన్, ఖాజాపీర్, విశ్వం, జిలానీ, టీవీ సుబ్బరాయుడు, జెట్టి నగేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



పెండ్లిమర్రి : మాట్లాడుతున్న ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి

పెండ్లిమర్రి : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాతసంగటిపల్లె గ్రామ సచివాలయం వద్ద శనివారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే అకాంక్షతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేశాడన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సుజాత, మాజీ జెడ్పీటీసీ బాస్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో వ్యాధులతో బాధపడే వారికి గ్రామ సచివాలయం వద్దనే ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తోందని కొండాపురం వైద్యుడు సాంబశివారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బురుజుపల్లె గ్రామ చివాలయంలో నిర్వహించిన ఆరోగ్యసురక్ష–2 కార్యక్రమంలో రోగులకు వైద్యసేవలను అందించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఆదర్శప్రాయుడు వీపీ రాఘవాచారి

కడప ఎడ్యుకేషన్ : మాజీ ఎమ్మెల్సీ పీవీపీ రాఘవాచారి ఆదర్శప్రాయుడు అని ఎస్టీయూ సీనియర్ నాయకులు సురేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం కడప ఎస్టీయూ భవన్‌లో వీపీ రాఘవాచారి 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ సీనియర్ నాయకులు జయరామయ్య, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బాలగంగిరెడ్డి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ కన్వీనర్ అబ్దుల్‌వాజిద్, మహబూబ్‌బాష, నగర అధ్యక్ష కార్యదర్శులు సాదక్, సంజీవరాయుడులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఖాజామైనుద్దీన్

దువ్వూరు : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఖాజామైనుద్దీన్ పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట పంచాయతీ రామాపురం గ్రామంలో శనివారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికీ చట్టాలు ఉంటాయని, వాటిని అవగాహన చేసుకోవాలని తెలిపారు. 18 ఏళ్లు నిండకముందే ఆడ పిల్లలకు వివాహం చేయడం నేరమన్నారు. మహిళలపై వివక్ష చూపకూడదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులపై అవగాహన అవసరమని, ఈ కేసుల్లో వారికి ఉచిత న్యాయ సహాయంతోపాటు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. చట్టపరంగా ఎవరికైనా న్యాయం కావాలంటే తమను సంప్రదించాలని, ప్రభుత్వం ఉచితంగా న్యాయం పొందే అవకాశం కల్పించిందన్నారు. బాధితులు న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు, ఎస్ఐ శ్రీనివాసులు వివిధ రకాల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఆలీఖాన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శివప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, ప్యానల్ అడ్వకేట్స్ శివరామకృష్ణ, శ్రీనివాసులు, సీనియర్ అడ్వకేట్లు నాగిరెడ్డి, జేకే చారి, రమణ పాల్గొన్నారు.

పోష్ చట్టంపై అవగాహన

సిద్దవటం : మహిళలు పోష్ యాక్టును సద్వినియోగం చేసుకోవాలని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసకళ్యాణ్ తెలిపారు. సిద్దవటం గ్రామ శివారులో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం పోష్ యాక్టుపై మహిళలు, మండల స్థాయి అధికారులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురి చేస్తే.. అలాంటి వారిపై పోష్ యాక్టు ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ కళావతి, ఎంఈఓ శంకరయ్య, వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, పోలీసులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.